విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం శ్రీ సత్యసాయి 5
ఆదివారం 25 మే 2025

# నా ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు..!



- ఆ ముగ్గురు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోండి
- అడిషనల్ ఎస్పీని కోరిన జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ
- వైసీపీ నేతలతో కలిసి ఫిర్యాదు పత్రం అందజేత
- ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడండి
- నాకే ప్రొటెక్షన్ లేకుంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటి?
- ఓ బీసీ మహిళ జెడ్పీ చైర్‌పర్సన్‌గా ఉంటే ఓర్వలేకపోతున్నారా?
- ఎమ్మెల్యేలు బుద్ధి తెచ్చుకుని సుపరిపాలన అందించండి
- పక్కా ప్లాన్‌తోనే ఇదంతా చేశారు : అనంత వెంకటరామిరెడ్డి
- సీఎం ఫొటోలే ఉండాలన్న నిబంధన ఎక్కడైనా ఉందా?
- కేసు బుక్ చేసి విచారణ చేయండి : తలారి రంగయ్య



అనంతపురం, మే 24 (అనంత ప్రభ)

తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించిన టీడీపీ ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, ఎంఎస్ రాజు, దగ్గుపాటి ప్రసాద్, ఇతర నాయకులపై చర్యలు తీసుకోవాలని ఉమ్మడి అనంతపురం జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ కోరారు. ఈ మేరకు వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య, వైసీపీ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ వేదాంతం నాగరత్న, మేయర్ మహమ్మద్ వసీం, జెడ్పీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులతో కలిసి శనివారం అడిషనల్ ఎస్పీ రమణమూర్తికి ఫిర్యాదు అందజేశారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గిరిజమ్మ మీడియాతో మాట్లాడుతూ "ఈనెల 21వ తేదీన ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతున్న సమయంలో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌లు నా అనుమతి లేకుండా నా వ్యక్తిగత చాంబర్‌లోకి వెళ్లి దురుసుగా ప్రవర్తించారు. వాస్తవానికి ప్రస్తుత ముఖ్యమంత్రి ఫొటోతో పాటు బీసీ సామాజిక వర్గానికి చెందిన నాకు జెడ్పీ చైర్మన్‌గా అవకాశం కల్పించిన మా నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతగా ఆయన ఫొటోను నా వ్యక్తిగత చాంబర్‌లో పెట్టుకున్నా. ఒక వేళ జగన్ ఫొటో ఉండకూడదని మాకు వాళ్లు చెప్పింటే మా నాయకులతో చర్చించి నిర్ణయం తెలియజేసేవాళ్లం. అలా కాకుండా అనుమతి లేకుండా నా ఛాంబర్‌లోకి వెళ్లి దురుసుగా ప్రవర్తించారు. ఒక బీసీ మహిళ జెడ్పీ చైర్మన్‌గా ఉందన్న విచక్షణ లేకుండా జ్ఞానాన్ని మరచి నా ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. ప్రజాస్వామ్యంలో గౌరవంగా ఉన్న నాకు అవమానం జరిగేలా ప్రవర్తించడం బాధాకరం. ఈ విషయంలో జెడ్పీ అధికారులకు ఎలాంటి సంబంధం లేదు. కానీ జెడ్పీ సీఈఓను రెడ్డి అంటూ సామాజిక వర్గాన్ని దూషిస్తూ మాట్లాడి కక్షసాధింపు ధోరణిలో ఫొటోలు తీయించడం బాధాకరం. జెడ్పీ సర్వసభ్య సమావేశంలో జిల్లాలో నెలకొన్న సమస్యలపై చర్చించాల్సిన అంశాలు చాలా ఉన్నాయి. ఎమ్మెల్యేలు వాటిపై దృష్టి పెట్టాలి. ఉమ్మడి జిల్లా పరిషత్‌లో తొలి బీసీ మహిళా చైర్‌పర్సన్‌గా ఉన్న నాకే ప్రొటెక్షన్ లేకుండా అవమాన పరిచారు. ఇక సామాన్యుల పరిస్థితి ఎంటి? చంద్రబాబు, కూటమి ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టండి. జిల్లాలో రైతాంగం అకాల వర్షాలతో నష్టపోయారు. రైతులకు ఏ పథకం అందించలేదు. మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని సక్రమంగా పరిపాలన చేయండి. ఎక్కడో అట్టడుగున ఉన్న బోయ సామాజిక వర్గానికి చెందిన నన్ను గుర్తించి జగన్‌మోహన్‌రెడ్డి పదవులు ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో ఉన్న నాయకులకు ఏం గుర్తింపు ఇచ్చారు? బీసీ మహిళలు రాజకీయంగా ఎదగకూడదని అనుకుంటున్నారా? రాయదుర్గం, గుంతకల్లు ఎమ్మెల్యేలు బీసీ సామాజిక వర్గానికి చెందిన వాళ్లే. బీసీలపై మీకు గౌరవం ఉంటే వాళ్లకు మంత్రి పదవులు ఇవ్వండి. మా జగనన్న గుర్తించడం వల్లే గతంలో గుమ్మనూరు జయరాంకు మంత్రి పదవి ఇచ్చారు. ఈ రోజు మమ్మల్ని గౌరవించారు కనుకే మేం జగనన్న ఫొటోను మా వ్యక్తిగత చాంబర్‌లో పెట్టుకున్నాం. బీసీ మహిళ చైర్మన్‌గా ఉందని మీరు ఓర్వలేకపోతున్నారు. మీ బెదిరింపులకు మేం భయపడం. భవిష్యత్‌లో జిల్లా పరిషత్ చైర్మన్‌గా నాతో పాటు జెడ్పీటీసీలకు, జెడ్పీ అధికారులకు ప్రొటెక్షన్ కల్పించాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం" అని తెలిపారు.


పక్కా ప్లాన్‌తోనే ఇదంతా చేశారు..!

వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ "ఈనెల 21వ తేదీన జెడ్పీ సమావేశం జరిగే సమయంలో ముగ్గురు ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఎంఎస్ రాజు, దగ్గుపాటి ప్రసాద్, ఇతరులు కలిసి జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ చాంబర్‌లోకి ప్రవేశించి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోను ఎలా పెడతారంటూ దుర్భాషలాడారు. వ్యక్తిగతంగా జిల్లా పరిషత్ చైర్మన్‌ను కించపరిచారు. వారిపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ ఎస్పీని కోరాం. ప్రజాస్వామ్యంలో ఇది చాలా దురదృష్టకరం. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ లేవు. స్థానిక సంస్థలనేవి ఇండిపెండెంట్ బాడీలు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ఇండిపెండెంట్ బాడీలు. అక్కడ ముఖ్యమంత్రి ఫొటోలే ఉండాలి.. ఇతరుల ఫొటోలు ఉండకూడదన్న నిబంధన ఎక్కడా లేదు. చైర్మన్ హోదాలో కేటాయించిన గదిలో ఎవరి ఫొటోలు ఉండాలి? ఎవరివి ఉండకూడదు అనే రూల్స్ లేవు. జెడ్పీ సమావేశం జరుగుతుండగానే మధ్యలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఇతర వ్యక్తులను తీసుకెళ్లి జెడ్పీ మహిళా చైర్‌పర్సన్‌ను కించపరిచేలా వ్యవహరించారు. ఎమ్మెల్యేలు తమ కాలర్స్‌కు వైర్‌లెస్ మైక్‌లు పెట్టుకుని పక్కా ప్లాన్‌తోనే ఇదంతా చేశారు. శాసన సభ్యులు జిల్లా పరిషత్‌లో అధికార మెంబర్లు కాదు. ఎంపీలు, ఎమ్మెల్యేలు గౌరవ సభ్యులు మాత్రమే. వారికి ఓటు హక్కు కూడా లేదు. ఎంపీలు, ఎమ్మెల్యేలతో ఆమె ఎన్నికల కాలేదు. కేవలం జెడ్పీటీసీలతోనే ఎన్నికయ్యారు. ఇప్పటికీ మా పార్టీకే జిల్లా పరిషత్‌లో మెజార్టీ ఉంది. ఇక్కడే కాకుండా అనంతపురం కార్పొరేషన్‌లో కూడా ఇలాంటి చర్యలకే పాల్పడ్డారు. వెంటనే బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరాం. రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో ఇప్పటికీ వైసీపీ అధికారంలో ఉంది. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్కడక్కడా దించారు. కొన్ని చోట్ల దించాలని ప్రయత్నించారు. అందులోనూ వాళ్లు వైఫల్యం చెందారు. ఇక చేతగాక జెడ్పీ చైర్మన్ విధులను సక్రమంగా నిర్వర్తించకుండా చూడాలని చేశారు. జెడ్పీ చైర్మన్‌తో సహా జెడ్పీటీసీలను భయభ్రాంతులను చేయాలనే కుట్ర రాష్ట్రంలో జరుగుతోంది. జెడ్పీ చైర్మన్ పర్మిషన్ లేకుండా ఆమె వ్యక్తిగత చాంబర్‌లోకి వెళ్లిన కళ్యాణదుర్గం, మడకశిర, అనంతపురం ఎమ్మెల్యేలతో పాటు వీడియోలో ఉన్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం" అని తెలిపారు.

కేసు బుక్ చేయండి.. విచారణ చేయండి

మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య మాట్లాడుతూ " శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యుల ముందు గౌరవనీయులు అనేది ఉంటుంది. ముగ్గురు కొత్త శాసన సభ్యులు ఏం నేర్చుకున్నారు? వాళ్లకు ఏం ఎక్కువైందో నాకు అర్థం కావడం లేదు. డబ్బు ఎక్కువైందో.. అదృష్టం ఎక్కువైందో..! ఎవరైతే పాత శాసనసభ్యులు ఉన్నారో.., అనుభవజ్ఞులు ఉన్నారో వాళ్లు కొత్తవాళ్లకు నేర్పించండి. వాళ్లు వాడిని భాష, ప్రవర్తించిన తీరు ఆక్షేపణీయంగా ఉంది. పోలీస్ డిపార్ట్‌మెంట్‌ను ఒక్కటే కోరుతున్నాం. కేసు బుక్ చేయండి. విచారించండి. పునరావృతం కాకుండా చేయండి. ఎక్కడా కూడా ఇది సరైన పద్ధతి కాదు. చైర్‌పర్సన్‌కు కేటాయించిన గది అది. మీరు ఎలా వెళ్తారు? చేసే పని ఏంది? ఎక్కడైనా సరే.., పార్లమెంట్‌లో కూడా మా పార్టీకి, మాకు కేటాయించిన గదుల్లో మా నాయకుల ఫొటోలే ఉంటాయి. అది గుర్తుపెట్టుకోండి. అన్ని గవర్నమెంట్ ఆఫీసుల మీద ఈవెన్ కలెక్టర్ ఆఫీస్ మీద కూడా వీళ్లు ఇలాగే వెళ్తారు. ఎస్పీ ఆఫీస్ మినహాయింపేమీ కాదు. రేపు యూనివర్సిటీలు కూడా మినహాయింపు కాదు. చైర్‌పర్సన్ ప్రభుత్వ ఉద్యోగి కాదు. నెల జీతం తీసుకోవడం లేదు. అలవెన్స్‌లు మాత్రమే తీసుకుంటున్నారు. ఇంకా గట్టిగా మాట్లాడితే గవర్నర్ ఫొటోలే అన్ని చోట్లా ఉండాలి. ముఖ్యమంత్రికైనా, మంత్రులకైనా గవర్నర్ పేరుతోనే జీవోలు వస్తాయి. ఇక డిప్యూటీ సీఎంకు రాజ్యాంగ హోదా లేదు. చారిత్రక అవసరమో, మీ అవసరమో అలా తెచ్చి బలవంతంగా రుద్దారు. ఎక్కడా రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయాల్లో గవర్నర్ ఫొటో కనపడడం లేదు. ఇది గవర్నమెంటా? కాదా? మేయర్ ఛాంబర్‌లోకి కూడా అలాగే వెళ్లారు. అదే 20 ఏళ్ల క్రితం నేను చూశా. మా ఆఫీస్‌ల మీద ఎమ్మెల్యేలు, ఎంపీలు దౌర్జన్యం చేస్తే ప్రజలంతా రోడ్లు ఎక్కేవాళ్లు. నేను పీడీగా ఉన్న సమయంలో కూడా జరిగింది. మాకు ప్రతీదీ రాజకీయం చేయాలని లేదు. కానీ, గౌరవాన్ని కాపాడుకోవడం ముఖ్యం. చట్టాన్ని ఎంత గొప్పవాడైనా చేతుల్లోకి తీసుకోకూడదు. సీనియర్ మంత్రులు, సీనియర్ ఎమ్మెల్యేలు ఉన్నారు. వాళ్లు కొత్తవాళ్లకు నేర్పించడండి. లేకపోతే ఏం జరుగుతుంతో టైం విల్ జడ్జ్" అని రంగయ్య తెలిపారు.

## 75 లక్షల ఎంపీ నిధులతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి నందు విశ్రాంతి ధామం ఏర్పాటు



అనంతపురం, మే 24 (అనంత ప్రభ)

అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబికా లక్ష్మీనారాయణ గారి ఆధ్వర్యంలో రూ.75 లక్షల ఎంపీ నిధులతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో విశ్రాంతి ధామం నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

ఎంపీ మాట్లాడుతూ%ౌా% "గతంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరరావు తో కలిసి ఆసుపత్రిని సందర్శించిన సమయంలో, ఐదువందాల పడకల ఆసుపత్రిలో రోగుల రద్దీ ఎక్కువగా ఉండే సందర్భాల్లో, వారితో వచ్చే సహాయకుల కోసం సరైన విశ్రాంతి ప్రాంతం లేకపోవడం గమనించాం.

చెట్ల క్రింద ఆసుపత్రి వెలుపలే వారు వేచి ఉండాల్సిన పరిస్థితి ఉంది. దీంతో ఆసుపత్రి కమిటీ సమావేశంలో ఈ విషయంపై చర్చించి, వారి కోసం ప్రత్యేకంగా విశ్రాంతి భవనాన్ని నిర్మించాలనే నిర్ణయం తీసుకున్నాం.

ఆ నేపథ్యంలోనే ఈరోజు ఎంపీ ల్యాడ్స్ నిధుల నుండి రూ.డెబై ఐదు లక్షల వ్యయంతో విశ్రాంతి భవనం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టాం. మొదటి దశలో భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒక హాల్ పురుషులకు, మరొకటి మహిళలకు విడిగా ఏర్పాటు చేస్తున్నాం.

రోగుల సహాయకులకు అవసరమైన సౌకర్యాలను కల్పించటం మనందరి బాధ్యత. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి ని కూడా ఈ విషయంపై కోరాము.

అనంతపురం జిల్లాలో ఎంపీ లాడ్స్ నిధులతో నిర్మించబడుతున్న ఇదే మొదటి విశ్రాంతి భవనం. ఇది దేశంలో మోడల్‌గా నిలవాలి. కేంద్ర ప్రభుత్వం దీన్ని చొరవగా తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి భవనాలను నిర్మించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను" అని తెలిపారు.

ఈ విశ్రాంతి ధామం ద్వారా ఆసుపత్రికి వచ్చే రోగుల బంధువులు సౌకర్యవంతమైన వసతులు పొందగలుగుతారు. ఇది అనంతపురం జిల్లా ఆరోగ్య రంగ అభివృద్ధిలో మరో మైలురాయిగా నిలవనుంది.

ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ , అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ , హ వుడా చైర్మన్ శ్రీ టి.సి. వరుణ్ గారు, జిల్లా అధ్యక్షులు శ్రీ వెంకట శివుడు యాదవ్ గారు, ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీ వెంకటేశ్వర్లు , ఆర్.యమ్.ఓ. హేమలత , ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ, జనసేన, భాజపా నాయకులు మరియు కార్యకర్తలు, పాల్గొన్నారు

## హిందూపురం అడ్వకేట్ సంపత్ కుమార్ హత్య కేసులో కీలక నిందితున్ని అరెస్టు చేసిన



హిందూపురం, మే 24 (అనంత ప్రభ):

ఏడాది క్రితం, 29.05.2024 సంవత్సరం లో హిందూపురం ప్రాంతంలో అడ్వకేట్ సంపత్ కుమార్ ను హత్య చేసి శవాన్ని ధర్మవరం చెరువులో పడివేశారు. అప్పట్లో సంచలనం సృష్టించిన అడ్వకేట్ హత్య కేసును జిల్లా ఎస్పీ గారు సీరియస్ గా తీసుకొని దర్యాప్తు చేపట్టడంతో పాటు ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దింపారు. ఈ కేసులో కీలక నిందితులు పరారీలో ఉండి పలుమార్లు ముందస్తు బెయిల్ కోసం శతవిధాల ప్రయత్నాలు చేసినప్పటికీ వాటికి అడ్డుకట్టు వేస్తూ రావడమే కాకుండా అజ్ఞాతంలో ఉన్న నిందితున్ని పట్టుకోవడంతో పాటు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

అడ్వకేటు కృష్ణారెడ్డి తన ఇంటి దగ్గర ఉన్న స్థలము విషయములో హిందూపురం టౌన్ మేలపురం లో ఉన్న ఇంటి స్థలమును ఉండే శ్రీకాంత్ కు కొన్ని గొడవలు జరిగినాయని, సదరు శ్రీకాంత్ కు జూనియర్ అడ్వకేట్ గా పనిచేయు ఆబాద్ పేట లో కాపురము ఉండే బిడ్డ సంపత్ కుమార్ అను అతను సపోర్ట్ చేస్తున్నాడని అందువలన ఒకరి పై మరొకరు క్రిమినల్ కేసులు కూడా పెట్టు కున్నారు.

ఈ కేసులోని హతుడు అడ్వొకేటు సంపత్ కుమార్, వయస్సు 29 సంవత్సరాలు, తండ్రి. రాజశేఖర్, ఆబాద్ పేట, హిందుపురము టౌన్ అను వ్యక్తి పైన కుట్ర పన్ని 29.05.2024న రాత్రి సుమారు 10.30గంటల సమయములో హిందూపురం మండలము కోటిపి గ్రామము నుండి కర్ణాటక స్టేట్ చింతలపల్లి కి పోవు తారు రోడ్డు ప్రక్కన ఉన్న కాలువ దగ్గరకు తీసుకెళ్లి హత్య చేసి ధర్మవరం చెరువులో పడి వేశారు. ఈ కేసులో ప్రత్యేక పోలీస్ బృందాలు సాక్షాధారాలను సేకరించి ముద్దాయిను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచడమైనది. ఇందులో మొదటి ముద్దాయి అయిన లాయర్ కేసి . కృష్ణా రెడ్డి పరారీ లో వున్నాడు.

## ఉపాధీకూలి బిల్లులను కూలీలకు అందించండి



శింగనమల, మే 24 (అనంత ప్రభ)

సీపీఐ వ్యవసాయకార్మికసంఘము అద్వర్యంలో శింగనమల మండలము కోరివిపల్లి గ్రామములో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి చిన్నప్ప యాదవ్ ,వ్యవసాయకార్మిక సంఘము మండలకార్యదర్శి ఓబులపతి, టెక్నికల్ అసిస్టెంట్ సరస్వతి,పీల్అస్టింట్ నాగేశ్వరరెడ్డి అద్వర్యంలో ఉ ఫాదీహమీపనులు పరిశీలించడము జరిగింది.

ఈ సంధర్భంగా సీపీఐ జిల్లాకార్యవర గ్గసభ్యులు డి.చిన్నప్పయాదవ్

మాట్లాడుతూ ,గత 10వారాలుగాపనిచేసిన కూలీలకు ఉ ఫాదీహమీ బిల్లులురాలేదనిమాదృష్టికితీసుకురావడముజరిగింది

కావున కష్టించి పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ బిల్లులను వెంటనే కూలీల ఖాతాలో జమ చేయాలని సిపిఐ వ్యవసాకార్మికసంఘము

ద్వారా డిమాండ్ చేస్తున్నాం.గ్రామాలలో వ్యవసాయ పనులు లేక ఉఫాదిహమీ పనులకు పోతే బిల్లులు వస్తాయని కష్టపడి పని చేస్తే గత10 వారాలుగా బిల్లులు రాక కూలీలు ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి ,కష్టపడి పనిచేస్తున్నకూలీలకుగిట్టు బాటు కూలిని అందించాలి,ఉపాధి హామీ పని దినాలు 200 రోజులకు పెంచాలి,కూలి 700 రూపాయలకు పెంచాలి మరియు పనిముట్లైన గడార్లు, గడ్డపారలు, మట్టిమోసే తట్టలు ప్రతి ఒక్క కూలికి అందజేయాలి మరియు టార్పాలిని పట్టలు, మజ్జిగ సౌకర్యం ,మెడికల్ కిట్లు, కూలీలు పనిచేసేచోట అందుబాటులో ఉంచాలని,డ్రైల్యాండ్ హార్టికల్చరల్ ద్వారా పండ్లమొక్కలు నాటినవారికికూడబిల్లురాక ఇబ్బందులుపడుచున్నారు

కావున వారికికూడ బిల్లులు తక్షణమే అందించాలని డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమములో నారాయణస్వామి, కుళ్ళాయిస్వామి,వీరనారప్ప, ఓబిలేసు,దస్తగిరి, గంగేశ్వరి, నారాయణమ్మ,తిరుపాలు,ఓబిలేసు,హాజీబు,తదితరులు పాల్గొన్నారు

## కౌలు రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులుగా సురేష్,వెంకటేశులు ఎంపిక.



ఉరవకొండ , మే 24 (అనంత ప్రభ)

కౌలు రైతు సంఘం ఉరవకొండ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులుగా రేణుమాకులపల్లి సురేష్,పెద్ద ముష్టూరు వెంకటేశులను కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. జిల్లా కార్యదర్శి బాల రంగయ్య ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. వీరితోపాటు నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా కార్యవర్గ సభ్యులుగా చిన్న ముస్తూరు శివప్ప, పెద్ద ముస్తూరు సీనప్ప, మోపిడి సిద్ధార్థ ,కమిటీ సభ్యులుగా తిమ్మప్ప, నారాయణస్వామి, మురళి ,ధనంజయ తదితరులను ఎన్నిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన సురేష్ వెంకటేశులు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కార్యదర్శి హరిబాబు తో పాటు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగారెడ్డి బాల రంగయ్యలకు సహకరించిన జిల్లా నియోజకవర్గ,మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతన కౌలు రైతు చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ 20 వేల రూపాయలు అందజేయాలన్నారు. సీసీ కార్డులు ఉన్న కౌలు రైతులందరికీ బ్యాంకులలో పంట రుణాలు ఇవ్వాలని సబ్సిడీతో విత్తనాలు పురుగుల మందులు అందజేసి కౌలు రైతులను ఆదుకోవాలని అన్నారు అమలు చేయాలని ముఖ్యంగా ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబ అలను గుర్తించి గ్రామ పంచనామ ఆధారంగా ఆ కుటుంబాలకు 10 లక్షల రూపాయలు అన్నారు. నియోజకవర్గంలోని దేవాలయ భూములతో పాటు భూ యజమానుల వద్ద కౌలుకు చేసే రైతులందరూ ఐకమత్యంతో కలిసి రావాలన్నారు.కౌలు రైతులు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్న 7396 52 844,,9618 1361 98 .నంబర్లు సంప్రదిస్తే వారికి అండగాఉండి ఆ సమస్యల పరిష్కారానికి కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

## లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో పల్లకి సేవ



ఉరవకొండ, మే 24 (అనంత ప్రభ)

జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పెన్నోబిలం లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో శనివారం పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి మూలవిరాటకు వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించి ఊరేగించారు. స్వామివారిని దర్శించుకోవడానికి జిల్లా వ్యాప్తంగా భక్తులు తరలివచ్చి పూజల అభిషేకలు చేయించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో సాకే రమేష్ బాబు, అర్చకులు ద్వారకనాథ శాస్త్రి, బాలాజీ, మారుతి ప్రసాదు, రామకృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ నారాయణరెడ్డి, మరియు రవీంద్రనాథ్ రెడ్డి 30వ వర్ధంతి సందర్భంగా అన్నదానం




ఉరవకొండ, మే 24 (అనంత ప్రభ)

కీర్తిశేషులు రాకెట్ల నారాయణరెడ్డి కీర్తిశేషులు రవీంద్రనాథ్ రెడ్డి 30వ వర్ధంతి సందర్భంగా ఉరవకొండ లో ప్రభుత్వ ఆసుపత్రి లో 100మందికి అన్నదానం కార్యక్రమం ఎన్ ఆర్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ ఆర్ ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ వారి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. యూకేడి ఫోటో రైట్ అప్. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం పొట్లాలు పంపిణీ చేస్తున్న ఎన్ఆర్ఆర్ ట్రస్ట్ సభ్యులు.

## ఆపరేషన్ సిందూర్ విజయోత్సవ ర్యాలీ




ఉరవకొండ, మే 24 (అనంత ప్రభ):

పెహల్గావ్ లో జరిగిన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ భారతదేశం జరిపిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన సందర్భంగా లిఉరవకొండ పట్టణంలో ఆపరేషన్ సిందూర్ విజయోత్సవ ర్యాలీని బిజెపి నాయకులు శనివారం నిర్వహించారు.బి మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి టవర్ క్లాక్ మీదుగా కవిత హెూటల్ దగ్గర ముగించి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర ద్వారా అద్భుతమైన విజయం తో ప్రపంచం ప్రపంచానికి మన సైనిక శక్తిని తెలియజేశామని బిజెపి నాయకులు పేర్కొన్నారు. తిరంగా యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన రావడం సంతోషకర అన్నారు. ఈ కార్యక్రమంలో మాదినేని లక్ష్మీనారాయణ, ధనుంజయ ఆచారి, మాలపాటి హరి, బెస్త రామాంజనేయులు, వెంకట్ నాయుడు, కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఓల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక



అనంతపురం, మే 24 (అనంత ప్రభ):

అనంతపురం అర్బన్: యూపీఎస్సీ ఆధ్వర్యంలో ఈ నెల 25న నిర్వహించనున్న సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల కోసం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ శుక్రవారం తెలిపారు. కంట్రోల్ రూమ్ 24, 25 తేదీల్లో ఉదయం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులు ఏదైనా సమాచారం లేదా ఫిర్యాదు కోసం కంట్రోల్ రూమ్ నంబర్లు 85002 92992 (వాట్సాప్), 08554%-% 220009ను సంప్రదించవచ్చని తెలిపారు

నూతన కమిటీ.. : సంఘం జిల్లా అధ్యక్షుడిగా సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా విరూపాక్షరెడ్డి ఎన్నికయ్యారు. కోశాధికారిగా రాజు, ఉపాధ్యక్షులుగా నరేష్‌కుమార్, కుమారస్వామి, రాఘవేంద్రరాజు, సంయుక్త కార్యదర్శులుగా అనిల్, అశోక్‌కుమార్, రఘు యాదవ్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా పురుషోత్తం, లిఖిత ఎన్నికయ్యారు. పర్యవేక్షక సభ్యులుగా సయ్యద్ అఫ్రిది, వెంకట రాజేష్, దిల్షాద్, వీరేష్, ఆదినారాయణ, నీలకంఠరెడ్డి ఎన్నికయ్యారు.

## ఎన్డీఏ కార్యాలయంలో ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలతో సమావేశం

- మంత్రి సత్య కుమార్ ఆదేశాల మేరకు ప్రైవేట్ యాజమాన్యంతో సమావేశం.
- విద్య విషయంలో మంత్రికి మంచి పేరు తేవాలి!
- పేద విద్యార్థులపై కాసింత ఫీజుల వెసులుబాటు కల్పించాలి.
- స్కూళ్లలో విద్యార్థులకు అధునాతన సౌకర్యాలు కల్పించాలన్నదే మంత్రి ఆశయం.
- మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.



ధర్మవరం, మే 24 (అనంత ప్రభ)

ధర్మవరం పట్టణం యందు శనివారం ఎన్డీఏ కార్యాలయంలో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంతో మంత్రి ఆదేశాల మేరకు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో యాజమాన్యం, స్కూల్ హెడ్మాస్టర్ల తో పలు ప్రత్యేక విషయాలు చర్చించడం జరిగింది. గత ప్రభుత్వంలో స్కూల స్థితిగతులను, కష్టాలను స్కూల్ యాజమాన్యం హరీష్ బాబుకి విన్నవించారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ... విద్యార్థుల చదువు వారి భవిష్యత్తుకు దారి. విద్య వారి జీవితానికి స్ఫూర్తి దాయకం కావాలి. వారు స్కూళ్లను, మిమ్మలను నమ్మి సుదూర ప్రాంతాల నుండి వస్తుంటారు. తల్లిదండ్రులు నమ్మకంతో మీ స్కూళ్లకు చేర్పించి ఉంటారు. కనుక ఆ విద్యార్థులను మన బిడ్డలుగా భావించి, మంచి స్ఫూర్తితో వారికి విద్యాబుద్ధులు నేర్పించాలని, ఫీజుల విషయంలో నియంత్రణను పాటించాలని, ఫీజుల పట్టికను స్కూలు బయట వేయాలని, పేద విద్యార్థులకు అందుబాటులో ఫీజులు కల్పించాలని, ఫీజులంటూ... విద్యార్థులను వారి తల్లిదండ్రులను పీడించకూడదు. విద్యార్థుల జీవితాలను కాపాడాల్సింది మీ బాధ్యతే అని మీరు గుర్తు పెట్టుకోవాలని, విద్యార్థులకు ఆట స్థలంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాలదే మంత్రి సిద్ధాంతమని.... ఆశయమని, స్కూళ్లలో ఏ కష్టం వచ్చినా మంత్రి కార్యాలయంను సంప్రదించాలని ఎవరికి లంచాలు గాని, డబ్బులు గానీ ఇవ్వకూడదని, అలా ఎవరైనా మిమ్మల్ని డిమాండ్ చేస్తే అలాంటి వారు ఎవరైనా ఉపేక్షించేది లేదని, మంత్రి సహాయ సహకారాలు ఎల్లవేళలా మీ పట్ల ఉంటాయని తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థులు బస్సులో వస్తుంటారు, ఆ బస్సులు కండిషన్లో ఉండాలి! ఏవైనా ప్రమాదాలు జరిగితే వాటికి మీరే బాధ్యత వహించాలి. కనుక బస్సుల విషయంలో జాగ్రత్తలు పాటించాలని, విద్యార్థులకు సౌకర్యవంతమైన బస్సు ఫీజులను కల్పించాలని, మంత్రి తరఫున హరీష్ బాబు వారికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కార్యాలయ సిబ్బంది, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం మరియు హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ శాసన సభ సభ్యులపై ఎస్పీ కార్యాలయములో లిఖిత పూర్వకంగా పిర్యాదు



అనంతపురం, మే 24 (అనంత ప్రభ)

21.05.2025 వ తేదీన జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ గారి ఛాంబర్ నందు అనుమతిలేకుండా ప్రవేశించి, అమర్యాదగా, దౌర్జన్యంగా ప్రవర్తిస్తూ, జిల్లా ప్రథమ పౌరురాలు అయిన ఒక బిసి మహిళా చైర్ పర్సన్ గౌరవాన్ని దెబ్బ తీసే విధంగా మరియు జిల్లా స్థాయి అధికారులపై ఏకవచన సంబోధనలతో దురుసుగా ప్రవర్తించిన తెలుగుదేశం పార్టీ శాసన సభ సభ్యులపై, ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ , అనంతపురము వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ అనంత వెంకట రామి రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ తలారి రంగయ్య , శింగనమల నియోజకవర్గ ఇంచారర్జ్ శ్రీ శైలజా నాథ్ స్థానిక ఎస్పీ కార్యాలయములో లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసి, వారి పై తగిన చర్యలు తీసుకోనవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయరు, డిప్యూటి మేయరు, జడ్పిటిసి సభ్యులు, నగర పాలక సంస్థ కార్పొరేటర్లు, వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## పేదల పెన్నిధి కామ్రేడ్ రాకెట్ల నారాయణరెడ్డి 30వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు




ఉరవకొండ:- మే 24 (అనంత ప్రభ)

పేదల పెన్నిధిగా కామ్రేడ్ రాకెట్ల నారాయణరెడ్డి పేద ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని సిపిఐ పార్టీ ఉరవకొండ నియోజకవర్గం కార్యదర్శి మల్లికార్జున, మరియు రాకెట్ల నారాయణరెడ్డి కుమారుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిన వై. మధుసూదన్ రెడ్డి, నారాయణరెడ్డి మనవడు యువ నేత నిఖిల్ నాథ్ రెడ్డి తెలిపారు. శనివారం కామ్రేడ్ నారాయణరెడ్డి, మరియు రవీంద్రనాథ్ రెడ్డి 30వ వర్ధంతి కార్యక్రమాన్ని ఉరవకొండ సిపిఐ పార్టీ కార్యాలయంలోనూ మరియు రాకెట్ల గ్రామంలో నారాయణరెడ్డి కామ్రేడ్ రవీంద్రనాథ్ రెడ్డి సమాధుల వద్ద ఘనంగా నిర్వహించి వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్యాయాన్ని ప్రశ్నించడం ఆయన నైజం అని రైతుల కష్టాల్లో పాల్పంచుకుంటూ నిరుపేదలకు అండగా నిలిచిన రాకెట్లనారాయణరెడ్డి త్యాగం చిరస్మరణీయం అన్నారు. విద్యార్థి నేతగా వామపక్ష పార్టీ నాయకునిగా పాలకులపై రాజీలేని పోరాటం చేసి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని కొనియాడారు.

నారాయణరెడ్డి తన జీవితాంతం పేదల సంక్షేమం, సోషలిస్టు వ్యవస్థ నిర్మాణానికి కృషి చేశారని 1945-49 సంవత్సరాల్లో విద్యార్థి ఉద్యమంలో చురుకుగా పనిచేసి 1950 నుంచి అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ నాయకుడిగా ఉద్యమాన్ని జిల్లా వ్యాప్తంగా విస్తరింపజేశారని దళిత విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు చేయాలని నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ఉద్యమాలు జరిగాయి అన్నారు. అనంతర కాలంలో కమ్యూనిస్టు రాజకీయాల్లోకి ప్రవేశించారని 1963లో అధిక శిస్తు నిర్మూలన కోసం జరిగిన సత్యాగ్రహంలో పాల్గొని అరెస్ట్ అయ్యారని గ్రామంలో ప్రభుత్వ ఆస్పత్రి, పాఠశాల,వసతిగృహాన్ని పోరాడి సాధించారని తెలిపారు. పార్టీపై నిషేధం విధించిన రోజుల్లో ప్రభుత్వం అరెస్ట్ చేయగా చాలాకాలం జైల్లో గడిపారన్నారు. రాకెట్ల సింగిల్ విండో ప్రెసిడెంటుగా పనిచేసిన నారాయణరెడ్డి రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని ఉరవకొండ తాలూకా సీపీఐ కార్యదర్శిగా చాలా ఏళ్లు పని చేశారన్నారు. కౌకుంట్లలో మిగులు భూములను పంపిణీ చేయాలన్న డిమాండ్తో పోరాటం ప్రారంభించారని చల్లపల్లి జమీందార్లపై జరిగిన భూపోరాటం తర్వాత అతిపెద్ద భూపోరాటం కౌకుంట్లలో జరిగిందన్నారు. ఈ ఉద్యమానికి స్పందించిన అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కౌకుంట్లలో 1,200 ఎకరాల భూమిని స్వయంగా 'భూ సమారాధన' పేరుతో పేదలకు పంపిణీ చేశారన్నారు.

ఈ పోరాటం జిల్లాలో కమ్యూనిస్టుల ప్రతిష్టను మరింతగా పెంచిందన్నారు. ఆయన ఎదుగుదలను చూసి ఓర్వలేని కొన్ని శక్తులు 1995 మే 24న నారాయణరెడ్డితో పాటు ఆయన కుమారుడు రవీంద్రనాథ్ రెడ్డిని హతమార్చారని భౌతికంగా హత్య చేసినా పోరాటాల ద్వారా నారాయణరెడ్డి సాధించిన ఫలితాలు ప్రజలు పొందుతున్నంత కాలం వారి గుండెల్లో జీవించే ఉంటారని కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్, పార్టీ నియోజకవర్గ నాయకులు చెన్నారాయుడు, సుల్తాన్, మల్లేష్, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు అశోక్ కుమార్ విరుతో పాటు నారాయణరెడ్డి కుటుంబకుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఆయన అభిమానులు పాల్గొన్నారు. అనంతరం రాకెట్ల ఉరవకొండలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## బసాపురం శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు



కూడేరు, మే 24 (అనంత ప్రభ)

కూడేరు మండలం కేంద్రానికి సమీపాన ఉన్నటువంటి బసాపురం ఆంజనేయస్వామి వారికి శనివారం రోజున ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆకు పూజ, అర్చన, సింధూర కుంకుమార్చన, మంగళ హారతి, తదితర పూజా కార్యక్రమాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. స్వామి దర్శన నిమిత్తం వచ్చినటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సన్నిధిలో చరణ్ కుమార్, తేజస్విని వారి కుమారుడు మోక్ష ఆగస్త్య , దయాన్ వశిష్టి వారిచే ఆలయ సన్నిధిలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## తండ్రికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి



ఉరవకొండ, మే 24 (అనంత ప్రభ)

ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామం నందు శనివారం రోజున తండ్రి కీర్తిశేషులు నారాయణరెడ్డి, తనయుడు రవీంద్రారెడ్డి కి మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి నివాళులు అర్పించారు. రాకెట్ల నారాయణరెడ్డి చిన్ననాటి నుండి గ్రామాల్లో జరుగుతున్నటువంటి అసమానతలు పట్ల ప్రజల కోసం ఉద్యమాల బాట పట్టిన నారాయణరెడ్డి, తనయుడు రవీంద్రారెడ్డి లు ప్రజాసేవకే అంకితమై ప్రజల కోసం ప్రాణాల సైతం త్యాగం చేసిన రాకెట్ల నారాయణరెడ్డి, రవీంద్రారెడ్డి లకు మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి నివాళులు అర్పించారు.

## మలేరియా , డెంగ్యూ నివారణ కు చర్యలు చేపట్టిన పిహెచ్సీ సిబ్బంది



కూడేరు, మే 24 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని గొటుకూరు సమీపాన ఉన్నటువంటి ఎన్ సి సి క్యాంప్ నందు జిల్లా మలేరియా సబ్ యూనిట్ అధికారుల ఆదేశాలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సూచన మేరకు శనివారం రోజున మలేరియా డెంగ్యూ నివారణ చర్యలను చేపట్టారు. ప్రజల ఆరోగ్య పరిస్థితి పట్ల 14 రోజులు చికిత్స తీసుకోవాలని సూచించారు. సీజన్లో ప్రబలతున్న వ్యాధుల పట్ల దోమల నివారణ చర్యలు చేపట్టినట్లు తద్వారా మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులను మొదటి దశలోని అరికట్టడానికి ప్రయత్నిస్తున్నట్లు అదేవిధంగా నీటి నిల్వ ఉన్న కాలవలలోను మరియు ఎన్ సి సి క్యాంపు నందు చుట్టుప్రక్కల పైరిత్రం మందును మరియు మాలథి యాన్ డబ్ల్యు డి పి 25% అనే మందును స్ప్రే చేయడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సూచన మేరకు వైద్య సిబ్బంది గ్రామంలో పర్యటించి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి లోపల ఇంటి బయట నీటి నిల్వలలో దోమలు పెరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెచ్చెల్సీ ఎస్ఈగా పురార్ధనరెడ్డి బాధ్యతలు

అనంతపురం, మే 24 (అనంత ప్రభ):

హెచ్చెల్సీ ఎస్ఈగా పురార్ధనరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నంద్యాల జిల్లా ఎస్ఆర్బీసీ ప్రాజెక్టు సర్కిల్%-%1 ఎస్ఈగా పనిచేస్తున్న ఆయనకు హెచ్చెల్సీ ఎస్ఈ అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. నూతన ఎస్ఈకు హెచ్చెల్సీ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వంపై ఘాటుగా ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి

1.ప్రభుత్వం ఏర్పాటై 10 నెలలు అభివృద్ధి మాత్రం శూన్యం

2. సంపద సృష్టిస్తాం అని చెప్పి సూపర్ సిక్స్ పథకాలను నిర్వీర్యం చేస్తారా..

3.గత ప్రభుత్వం చేసిన మేలును ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు

3. ఇచ్చిన హామీల వైఫల్యంతో ప్రజల్లో పలు విమర్శలు

4.అమరావతి జపంతో అప్పులు

5.సంక్షేమాన్ని అందించడంలో వైఫల్యం చెందిన కూటమి ప్రభుత్వం

5. జడ్పీ ఛాంబర్ లో ఎమ్మెల్యేల తీరును తప్పు పట్టిన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి



ఉరవకొండ, మే 24 (అనంత ప్రభ)

ఉరవకొండ పట్టణంలోని వైఎస్ఆర్ సీపీ పార్టీ కార్యాలయంలో శనివారం రోజున మాజీ ఎమ్మెల్యే , ఉరవకొండ నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి నేడు కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పై సమావేశాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పటై దాదాపు పది నెలలు కావస్తున్నా ప్రజల పట్ల అభివృద్ధి సంక్షేమాన్ని మరిచి పోయి ఎంతసేపు ప్రతిపక్షాన్ని టార్గెట్ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కనిపిస్తోందని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం సంపద సృష్టిస్తాం....! సూపర్ సిక్స్ పేరుతో సంక్షేమాన్ని అందిస్తాం...! అని చెప్పి ప్రజలకు సంక్షేమ అందికుండా తెలివిగా అమరావతి జపం చేసుకుంటూ భారీ గా అప్పులు చేస్తున్నారే తప్ప సంక్షేమం ఎక్కడ అందిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. అదేవిధంగా నేడు తెదేపా ప్రభుత్వం అమరావతి పేరు పైన రెండు మూడు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసిందని ప్రజలంతా అనుకుంటున్నారు వాస్తవానికి ఇవాళ ఆర్థిక సంఘం దగ్గరికి పోయి 87 వేలకోట రూపాయలు అమరావతి కోసం కావాలని అడగడం జరిగిందని అలాగే ఇవాళ కూటమి ప్రభుత్వం అమరావతి కోసం అదనంగా లక్ష ఎకరాలు భూములు సేకరించాలని ముందుకు పోతు టెండర్ లను పిలవడం వీళ్ళ హంగామా చూస్తా ఉంటే తెదేపా ప్రతిష్ట కాపాడుకోవడం కోసమేనని ప్రయత్నిస్తోందని స్పష్టంగా అర్థం అవుతుంది, రాష్ట్ర ప్రజలకు ప్రయోజనాలు ఉందని ప్రజల సంక్షేమాన్ని కానీ ఏ మాత్రం పట్టించుకోకుండా ప్రభుత్వం ఎక్కువ వైఫల్యాన్ని తప్పించుకోవడానికే విచ్చలవిడి ఎవరైతే ప్రశ్నిస్తే వారిపై తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేసి వైఎస్ఆర్సిపి నాయకులను కార్యకర్తలను అనిచివేతకు గురి చేస్తున్నా విషయాన్ని ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే వై .విశ్వేశ్వర రెడ్డి అన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం చేసిన మేలును ప్రజలు గుర్తుకు చేసుకుంటున్నారని ప్రజల స్వయంగా బహిరంగంగా ఒకరికి ఒకరు చర్చించుకుంటున్నారని ఆయన అన్నారు.

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఐఏఎస్ %ఁ% ఐపీఎస్ ల పై తప్పుడు సాక్షాలను సృష్టించి కేసులు పెట్టి జైలుకు పంపే విధంగా చేస్తున్నారు.ఈ విధంగా చేసుకుంటూ పోతే రాబోయే రోజుల్లో మరింత ఫ్యాక్షన్ కు దారి చూపే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఉమ్మడి అనంతపురం జిల్లా జడ్పీ చైర్మన్ ఛాంబర్ లో ముగ్గురు ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరును మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి తీవ్రంగా తప్పు పట్టారు.

AP 4PG 25 05 2025 SUNDAY qxp_Layout 1 25-05-2025 05:53 AM Page 3











## బరువు తగ్గాలనుకునే వారికి మునగాకు పొడి దివ్యౌషధం



మునగలో విటమిన్లతో పాటు లవణాలు, యాంటీ యాక్సిడెంట్లు సమృద్ధిగా వుంటాయి. పోషకలేమితో బాధపడేవారికి మునగ మంచి ఔషధం. మునగాకుల్లో వుండే 46 రకాల సహజ యాంటీ యాక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను, కాలేయ సంబంధిత వ్యాధుల్ని, అల్జీమర్స్, అల్సర్లను అదుపు చేస్తాయి. కీళ్ళనొప్పులను తగ్గించడంలోను మునగ ముందుంటుంది. బరువు తగ్గాలనుకునేవారికి మునగాకుపొడి మంచిది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.

మునగ గాయాలను త్వరగా మానేలా చేస్తుంది. పోషకాహారం తగినంత అందని బాలింతలకు గర్భిణీలకు మునగాకు పొడి దివ్యౌషధంలా పనిచేస్తుంది. మునగాకులో ఇనుము అధికంగా ఉంటుంది. రక్తహీనతతో బాధపడేవారు రోజూ ఆహారంలో మునగాకును రోజూ ఆహారంలో చేర్చుకోవాలి.

ఎండిన మునగ గింజల పొడి.. నీటిలోని మలినాలను తొలగించేందుకు ఉపయోగపడుతుంది. ఈ గింజల నుంచి తీసిన నూనెను కొన్ని రకాల వ్యాధులను అదుపు చేసేందుకు వాడుతారు. సుగంధ ద్రవ్యాలు, నూనెల తయారీలోను ఉపయోగిస్తారు.

## నిమ్మ ఆకుల్లో ఔషధ గుణాలు..



గుమ్మడికాయలు దిష్టి తీయడానికి ఉపయోగిస్తుంటారు. ఐతే ఈ బూడిదగుమ్మడి రక్తపుష్టిని కలిగిస్తుంది. గర్భాశయ వ్యాధులతో బాధపడే స్త్రీలకు ఇది చలవ చేసి రక్తపుష్టిని కలిగించడానికి దోహదపడుతుంది.

బూడిదగుమ్మడి లివర్ వ్యాధులన్నింటిలోను అద్భుతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా కామెర్ల వ్యాధిలో తీవ్రతను తగ్గిస్తుంది. ఊపిరితిత్తుల వ్యాధులలో, టి.బి. వ్యాధిలోను నిస్సత్తువను పోగొడుతుంది. ఊపిరితిత్తులకు బలాన్ని యిస్తుంది. బూడిద గుమ్మడి మూత్రవ్యాధులలో చక్కగా పనిచేస్తుంది. మూత్రంలో మంటను చీము దోషమును తగ్గిస్తుంది.

మొలలు వ్యాధిలో రక్తం పడుతున్న సందర్భంలో బూడిదగుమ్మడి తీసుకుంటే రక్తం పడటం ఆగుతుంది. మొలల వ్యాధితో బాధపడేవారు తమ చికిత్సలో బూడిదగుమ్మడి కూడా చేర్చితే వ్యాధి త్వరగా తగ్గుతుంది. బూడిద గుమ్మడి మెదడుకు చలువ చేస్తుంది. పిల్లలకు హల్వాలా తయారుచేసి పెడితే మెదడు చురుకుగా పనిచేస్తుంది.

మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడి బాధపడుతున్నవారు బూడిదగుమ్మడి కాయతో మినపప్పు బదులుగా ఉలవలుతో వడియాలు పట్టుకుని తింటే మూత్రపిండాలలో రాళ్ళు కరుగుతాయి.

## కాలేయానికి అద్భుత ఔషధం గుమ్మడికాయ



గుమ్మడికాయలు దిష్టి తీయడానికి ఉపయోగిస్తుంటారు. ఐతే ఈ బూడిదగుమ్మడి రక్తపుష్టిని కలిగిస్తుంది. గర్భాశయ వ్యాధులతో బాధపడే స్త్రీలకు ఇది చలవ చేసి రక్తపుష్టిని కలిగించడానికి దోహదపడుతుంది.

బూడిదగుమ్మడి లివర్ వ్యాధులన్నింటిలోను అద్భుతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా కామెర్ల వ్యాధిలో తీవ్రతను తగ్గిస్తుంది. ఊపిరితిత్తుల వ్యాధులలో, టి.బి. వ్యాధిలోను నిస్సత్తువను పోగొడుతుంది. ఊపిరితిత్తులకు బలాన్ని యిస్తుంది. బూడిద గుమ్మడి మూత్రవ్యాధులలో చక్కగా పనిచేస్తుంది. మూత్రంలో మంటను చీము దోషమును తగ్గిస్తుంది.

మొలలు వ్యాధిలో రక్తం పడుతున్న సందర్భంలో బూడిదగుమ్మడి తీసుకుంటే రక్తం పడటం ఆగుతుంది. మొలల వ్యాధితో బాధపడేవారు తమ చికిత్సలో బూడిదగుమ్మడి కూడా చేర్చితే వ్యాధి త్వరగా తగ్గుతుంది. బూడిద గుమ్మడి మెదడుకు చలువ చేస్తుంది. పిల్లలకు హల్వాలా తయారుచేసి పెడితే మెదడు చురుకుగా పనిచేస్తుంది.

మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడి బాధపడుతున్నవారు బూడిదగుమ్మడి కాయతో మినపప్పు బదులుగా ఉలవలుతో వడియాలు పట్టుకుని తింటే మూత్రపిండాలలో రాళ్ళు కరుగుతాయి.

## గులాబీ ఔషధ గుణాలు, ఇవి తెలుసా?



పువ్వుల్లో అందమైన పువ్వు గులాబీ అని వేరే చెప్పక్కర్లేదు. ఈ గులాబీ అందానికే కాదు ఔషధంగా కూడా మేలు చేస్తుంది. గులాబీలో ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్నాయి.

చర్మం ఎరుపుదనాన్ని, కమిలినట్లుండే చర్మానికి ఉపశమనం కలిగిన్తుంది. అంటువ్యాధులను నివారించడానికి, చికిత్స చేయడానికి సఎ-ాయపడుతుంది. ఇది యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. కోతలు, మచ్చలు, కాలిన గాయాలను నయం చేస్తుంది. మానసిక స్థితిని దృఢపరుస్తుంది. తలనొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఇవే కాకుండా%ా% బాదంపాలతో గులాబీ రేకులు కలిపి తీసుకుంటుంటే రక్తపోటు తగ్గిపోతుంది. గులాబీ రేకుల్ని కొబ్బరి నూనెతో కలిపి వేడిచేసి చల్లారిన తర్వాత తిలకంగా పెట్టు కుంటే మెదడు చల్లబడటమే కాక జ్ఞాపకశక్తి పెరుగుతుంది. గులాబీలని హృద్రోగులు ఉన్న ప్రదేశంలో ఉంచితే వాటి నుంచి వచ్చే పరిమళం రోగాన్ని ఉపశమింప చేస్తుంది. గులాబీ పువ్వుల నుండి ఆవిరి ద్వారా తీయబడిన నూనె, గులాబీ అత్తరుని పరిమళ ద్రవ్యాలలో కొన్ని శతాబ్దాలుగా ఉపయోగిస్తున్నారు. గులాబీ నూనె నుండి తయారయ్యే రోజ్ వాటర్‌ను వాడటం మనకు తెలిసిన విషయమే. గులాబీ పండ్ల నుండి తయారయ్యే గులాబీ పండు గింజ నూనెను, చర్మ మరియు సౌందర్య సంబంధ ఉత్పత్తులలో వాడుతారు.

## కాఫీ మిమ్మల్ని కాపాడుతుంది - రోజుకు ఇన్ని కప్పులు తాగితే ఆ రోగాలన్నీ పరార్



కాఫీ, టీలు ఎక్కువగా తాగడం వల్ల చాలా నష్టాలున్నాయని ఇప్పటివరకు ప్రాచుర్యంలో ఉన్న మాట. కాఫీ, టీలు చెడు అలవాట్లుగా కూడా పరిగణిస్తారు. "కనీసం కాఫీ అలవాటు కూడా లేదు" అని ఎటువంటి చెడు అలవాట్లు లేకపోవడానికి గుర్తుగా చెబుతుంటారు. అయితే ఈ వాదలన్నింటికి తెర దించే రోజు త్వరలో రాబోతోందని కొత్త అధ్యయనాలు చెబుతున్నాయి. అసలు కాఫీ ఎలా, ఎంత మోతాదులో తాగాలో తెలుసుకుందాం.

◉ రోజుకు మూడు కప్పుల కాఫీ వల్ల అనారోగ్య ప్రమాదాలను తగ్గించవచ్చని స్వీడన్ నిపుణులు తెలుపుతున్నారు.

◉ రక్తంలో ఎక్కువ స్థాయిలో కెఫిన్ ఉన్నపుడు స్థూల కాయం, టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాలు తగ్గుతాయట.

క్యాలరీలు లేని కెఫిన్ కలిగిన పానీయాలు బరువు తగ్గించడంలో మంచి ఫలితాలను ఇస్తాయట. కానీ ఈ విషయం గురించి మరింత విపులంగా పరిశోధన సాగాలని స్టాక్‌హోమ్‌లోని కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ సుసన్నా లార్సన్ అభిప్రాయపడ్డారు. వారి పరిశోధనల్లో కెఫిన్ టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని తేలిందని లారెన్స్ వివరించారు.

ఇండిపెండెంట్ గా కొంత మంది నిపుణుల చేసిన అధ్యయనాల్లో ఈ ఫలితాలకు బలాన్నిచ్చే ఆధారాలు లభించాయట. కెఫిన్ శరీరంలో జీవక్రియలను 3 నుంచి 11 శాతం వరకు పెంచుతుందని ఈ అధ్యయనాలు వెల్లడి చేస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా డయాబెటిస్, స్థూల కాయ సమస్యలు చాలా పెద్ద హెల్త్ బర్డెన్ గా పరిణమించాయి. స్థూలకాయం డయాబెటిస్ కి మూల కారణం కావచ్చు కూడా.

కాఫీ శరీరంలో కొవ్వును గణనీయంగా తగ్గిస్తుంది. ఫలితంగా శరీర బరువు తగ్గడం వల్ల డయాబెటిస్ ప్రమాదం కూడా తక్కువగా ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కాఫీ ఎక్కువగా తాగడం వల్ల నిజంగానే స్లిమ్ గా ఉండగలరా అనే విషయాన్ని భవిష్యత్తులో జరిగే పరిశోధనలు కచ్చితంగా నిర్ధారిస్తాయని ఈ అధ్యయనంలో పనిచేసిన ఇంపీరియల్ కాలేజ్ లండన్‌లోని క్లినికల్ సైంటిస్ట్ డాక్టర్ డిపెండర్ గిల్ వివరించారు.

బరువు తగ్గొచ్చనే ఆశతో కాఫీ, టీలు ఎక్కువగా తీసుకోవడం వల్ల కెఫిన్ తో వచ్చే దుష్ప్రభావాల బారిన పడే ప్రమాదం ఎప్పటికి పొంచి ఉంటుందని కూడా డాక్టర్ గిల్ అంటున్నారు. "కాఫీ వినియోగం పెరిగితే కొంత మందిలో నిద్ర సమస్యలు రావచ్చు. కొంత మందిలో పాల్పిటేషన్లు కలిగించవచ్చు, ఈ అధ్యయనాన్ని అనుసరించి కాఫీ వినియోగం పెంచడం అంత మంచిది కాదు" అని డాక్టర్ గిల్ సలహా ఇస్తున్నారు. ఇక ముందు ఈ విషయం మీద జరిగే పరిశోధనలకు వారి అధ్యయనం మార్గదర్శనంగా ఉంటాయని అంటారు.

## టమాటో సూప్ ఆరోగ్యానికి ఎంతో మంచిది

కావాల్సిన పదార్థాలు
టమోటా - పావు కిలో
బిర్యానీ ఆకు - ఒకటి
అల్లం తరుగు - అరస్పూను
పచ్చిమిర్చి - ఒకటి
ఉప్పు - రుచికి సరిపడా
గరం మసాలా - అర స్పూను
వెల్లుల్లి తరుగు - అర స్పూను
జీలకర్ర - అర స్పూను
నూనె - ఒక స్పూను
కొత్తి మీర తరుగు - ఒక స్పూను

టమాటోలలో పోషకాలు అధికం వీటిని తినడం వల్ల శరీరానికి అన్ని విధాలా మంచిది. టమాటో సూప్‌ను అప్పుడప్పుడు చేసుకుని తింటే ఎంతో మంచిది. వైరల్ ఫీవర్లు వస-్తున్న కాలంలో టమాటో సూప్ తాగడం చాలా ముఖ్యం. జలుబు, దగ్గు కూడా ఈ సూప్ వల్ల తగ్గుతుంది. ఇది కేవలం పెద్దలకే కాదు, పిల్లలకు కూడా ఎంతో ఆరోగ్యాన్ని అందిస్తుంది. చేయడం కూడా చాలా సులువు. పెద్దగా కష్టపడక్కర్లేదు. ఒకసారి ప్రయత్నించి చూడండి.



తయారీ ఇలా
1. టమోటోలను శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి.
2. స్టవ్ పై కళాయి పెట్టి టమోటో ముక్కలు, అల్లం తరుగు, వెల్లుల్లి తరుగు, పచ్చిమిర్చి, ఉప్పు వేసి మగ్గించాలి.
3. కళాయితే మూత పెడితే టమాటోలు బాగా మగ్గుతాయి.
4. తరువాత మూత తీసి గరం మసాలా కూడా వేయాలి.
5. ఈ మిశ్రమాన్ని మీడియం మంట మీద 20 నిమిషాల పాటూ ఉడికించాలి.
6. మరొక కళాయిలో అరస్పూను వేసి జీలకర్ర, బిర్యానీ ఆకు వేసి వేయించాలి.
7. ఆ మిశ్రమాన్ని టమాటో గుజ్జులో వేయాలి. పైన కొత్తిమీర తరుగును చల్లాలి.

ఆరోగ్యానికి....
టమోటోలలో మన శరీరానికి అవసరమైన యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఈ టమోటో సూప్ బ్రేక్ ఫాస్ట్ సమయంలో తిన్నా మంచిదే. ఈ సూప్‌ను తరచూ తినడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. చర్మంపై ఉన్న టాక్సిన్లను తొలగిస్తుంది. క్యాన్సర్ తో పోరాడే శక్తి శరీరానికి ఇస్తుంది. టోమాటోలు, మసాలా దినుసులతో రూపొందించే ఈ సూప్ గుండె జబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుంది. మధుమేహం ఉన్న వారికి ఈ సూప్ మంచిది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. గుండె జబ్బులు, మెదడు వ్యాధులు ఉన్న వారు టమోటో సూప్ తరచూ తాగితే ఎంతో మేలు. మహిళలు కచ్చితంగా ఈ సూప్ తాగాలి. ఎముకలు బలహీనంగా మారడం తగ్గుతుంది. ఆస్టియోపొరోసిస్ వంటి సమస్యలు రాకుండా అడ్డుకుంటుంది. టొమాటోలో ఉండే లైకోపీన్ పేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. లైకోపీన్ వల్ల కొన్ని రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. ఆరోగ్యానికి అన్ని విధాలా మంచిది.

## తాటి ముంజలను తింటే ఏమవుతుందో తెలుసా?

వేసవి దాహార్తిని తీర్చుకోవడానికి సహజ సిద్ధంగా ప్రకృతి ప్రసాదించిన వరం తాటి ముంజలు. వీటినే ఐస్ యాపిల్స్ అంటుంటారు. వేసవి కాలంలో మాత్రమే ఇవి లభిస్తాయి. విటమిన్లు, కేలరీలు అధికంగా ఉండే వీటిని తీసుకోవడంవల్ల శరీరానికి చలువ చేస్తాయి. వీటిని వేసవిలో తప్పనిసరిగా తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. కల్తీ లేకుండా మనకు లభించేవి ఇవొక్కటేనని, కాబట్టి వీటిని తప్పకుండా తినాలని చెబుతున్నారు. ఏ, బీ, సీ విటమిన్లతోపాటు పొటాషియం, ఐరన్, జింక్, ఫాస్సరస్ వంటి పోషకాలు శరీరానికి అందుతాయి.

ముఖంపై మొటిమల నుంచి ఉపశమనం పొందాలంటే తాటి ముంజలను తినాలి. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. ఎముకలను ధృఢంగా చేస్తాయి. కొవ్వును కరిగిస్తాయి. శరీర బరువును తగ్గించడంలో తోడ్పడతాయి. రోగ నిరోధకశక్తిని పెంచడమే కాకుండా శరీరానికి చల్లదనాన్నిస్తాయి. మనిషి శరీరంలోని ఉష్ణోగ్రతలు తగ్గి జీర్ణక్రియ బాగా జరుగుతుంది. కాలేయ సంబంధిత సమస్యలు





తగ్గుతాయి. శరీరంలో ఉండే విష పదార్థాలను తొలగించడంలో దోహదపడటంతోపాటు కేన్సర్ కణాల నిరోధానికి బాగా ఉపయోగపడతాయి.

వేసవిలో ఎండలవల్ల సహజంగా వచ్చే విరేచనాలు, అలసట, నీరసం, వాంతులు తాటి ముంజలు తినడం వల్ల తగ్గుతాయి. ట్యూమర్, బ్రెస్ట్ కేన్సర్ కణాలను అభివృద్ధి చేసే పెట్రో కెమికల్స్, ఆంథోసైనిన్ లాంటి వాటిని ముంజలు నిర్మూలిస్తాయి. శరీరానికి కావాల్సిన మినరల్స్, న్యూట్రిన్లను సమతూకం చేస్తుంది. శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచడంలో తోడ్పడతాయి.

AP 4PG 25 05 2025 SUNDAY qxp_Layout 1 25-05-2025 05:53 AM Page 4



# తండేల్ తర్వాత భారీగా పెరిగిన సాయిపల్లవి ఆస్తులు..

భారతీయ చిత్ర పరిశ్రమలో ఎందరో హీరోయిన్లు వచ్చారు, వెళ్లారు .. కానీ కొందరు మాత్రమే ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. ఇలాంటి వారిలో లేడీ పవర్‌స్టార్ సాయిపల్లవి కూడా ఒకరు. ఎక్స్‌పోజింగ్, గ్లామర్ షోకు దూరంగా నటనకు ప్రాధాన్యమున్న పాత్రల్లో నటిస్తూ దూసుకెళ్తున్నారు సాయిపల్లవి. ఆమె ఓ సినిమా చేసిందంటే ఖచ్చితంగా అందులో ఏదో ఒక విషయం ఉంటుందని ప్రేక్షకులు అనుకునే స్థాయికి సాయిపల్లవి చేరుకున్నారు. ఈరోజు సాయిపల్లవి పుట్టినరోజు.. ఈ సందర్భంగా ఆమె గురించి ఆసక్తికర విషయాలు మీకోసం?



9 మే 1992న తమిళనాడులోని కోటగిరిలో జన్మించారు సాయిపల్లవి. ఆమె పూర్తి పేరు సాయిపల్లవి సెంథామరై కణ్ణన్. స్వతహాగా డాక్టర్ కాబోయే యాక్టర్ అయ్యామని చాలా మంది నటీనటులు చెబుతుంటారు. కానీ డాక్టర్ చదివిన తర్వాత యాక్టర్ అయిన అతికొద్దిమంది నటీనటుల్లో సాయిపల్లవి కూడా ఒకరు. జార్జియాలోని బిసి స్టేట్ మెడికల్ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ చదివారు పల్లవి. డ్యాన్స్ అంటే ఎంతో ఇష్టపడే సాయిపల్లవి తొలుత విజయ్ టీవీలో ఓ డ్యాన్స్ షోలో పార్టిసిపేట్ చేశారు. ఆ తర్వాత 2009లో ఈటీవీలో ప్రసారమైన పాపులర్ డ్యాన్స్ ఢీ అల్టిమేట్ డ్యాన్స్ షో పాల్గొన్నారు. అంతకుముందు కస్తూరి మాన్, ధామ్ ధూమ్ అనే సినిమాల్లో చిన్న పాత్రల్లో మెరిశారు.

ప్రేమమ్‌తో హీరోయిన్‌గా ఎంట్రీ 2015లో మలయాళంలో వచ్చిన ప్రేమమ్‌తో సాయిపల్లవి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఈ సినిమాకు స్వయంగా కొరియోగ్రాఫర్‌గానూ ఆమె వ్యవహరించారు. ఫిదా సినిమాలో భానుమతిగా తెలుగువారిని పలకరించిన సాయిపల్లవి నాటి నుంచి కుర్రాళ్లకు ఫేవరెట్ హీరోయిన్‌గా మారిపోయారు. ఆ వెంటనే మిడిల్ క్లాస్ అబ్బాయి, పడిపడి లేచే మనసు, లవ్ స్టోరీ, శ్యామ్ సింగరాయ్, విరాట పర్వం, తండేల్ సినిమాలలో నటించారు. గ్లామర్ షోకు, స్కిన్ షోకు దూరంగా ఉండే సాయిపల్లవి కోట్ల రూపాయల రెమ్యునరేషన్ ఇచ్చినా ఆ ప్రాజెక్ట్స్ చేయరు.

డ్యాన్సర్ టూ లేడీ పవర్‌స్టార్ సాయిపల్లవి వివాదాలకు దూరం.. తన పనేంటో తాను చూసుకుని వెళ్లిపోతుంది. ఒకప్పుడు డ్యాన్స్ షో మధ్యలోనే ఎలిమినేట్ అయి ఇప్పుడు లేడీ పవర్‌స్టార్‌గా ఎదిగిన సాయిపల్లవి జీవితం ఎందరికో ఆదర్శం. ఐశ్వర్యరాయ్, మాధురి దీక్షిత్ అంటే ఆమెకు ఎంతో ఇష్టం. నటి, డ్యాన్సర్ కావడం వెనుక తనకు వారిద్దరే ఆదర్శమని సాయిపల్లవి పలు సందర్భాల్లో తెలిపారు కూడా. అందరు హీరోయిన్స్ మాదిరిగా వాణిజ్య ప్రకటనల్లో నటించి కోట్ల రూపాయలు సంపాదించాలని ఆమె అస్సలు అనుకోదు.

కోట్లు ఆఫర్ చేసినా నో బ్రాండ్ అండార్స్‌మెంట్స్ విషయంలోనూ ఆమె చాలా పక్కాగా ఉంటారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనల్లో తాను నటించనని చాలా హుందాగా తెలిపారు సాయిపల్లవి. తండేల్‌తో ఈ ఏడాది ఘన విజయం అందుకున్న సాయిపల్లవి రీసెంట్‌గా బాలీవుడ్‌లో అడుగుపెట్టారు. ఏక్‌దీన్‌తో పాటు ఏకంగా రణబీర్ కపూర్ సంసన రామాయణ సినిమాలో సీత క్యారెక్టర్ దక్కించుకుంది. ఈ సినిమాలతో నార్త్ ఆడియన్స్‌ను కూడా ఆమె ఫిదా చేసే అవకాశం లేకపోలేదు. ఇండస్ట్రీలో అడుగుపెట్టి దాదాపు పదేళ్లు కావొస్తుండగా భారతదేశంలో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకునే నటీమణుల్లో సాయిపల్లవి కూడా ఒకరు.

సినిమాకు రూ.8 కోట్ల రెమ్యునరేషన్ అమరన్ సినిమాకు రూ.5 కోట్ల రెమ్యునరేషన్ తీసుకున్న సాయిపల్లవి ఆ సినిమా తర్వాత నుంచి తన పారితోషికాన్ని రూ.8 నుంచి రూ.10 కోట్ల మధ్యలో ఫిక్స్ చేసినట్లు టాక్. రామాయణ కోసం ఆమె భారీ మొత్తం ఛార్జ్ చేస్తున్నట్లు ఫిలింనగర్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. సాయిపల్లవి ఆస్తుల విలువ రూ.50 కోట్ల వరకు ఉంటుందని సోషల్ మీడియా టాక్. తన సహజ నటనతో కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకున్న సాయిపల్లవి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని కోరుకుంటోంది ఫిల్మీబీట్.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్ట్స్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# కలియుగం 2064 మూవీ రివ్యూ అండ్ రేటింగ్

ప్రపంచ యుద్ధం తర్వాత సంపన్న వర్గం రెసిడెంట్స్ అనే ప్రాంతాన్ని నిర్మించుకొంటారు. ఇక ఆకలికి అలమటించే పేదవాళ్లంతా లిబరేటర్స్‌గా ఓ రకమైన బానిసలుగా బతుకుతుంటారు. ఈ పరిస్థితుల్లో లిబరేటర్స్‌కు చెందిన భూమి (శ్రద్ధా శ్రీనాథ్), మరో వ్యక్తి (కిషోర్) రెసిడెంట్స్ వర్గానికి చెందిన థామస్ (ఇనియన్ సుబ్రమణి) చేతిలో బందీలుగా మారిపోతారు

రెసిడెంట్స్ అనే వర్గాన్ని ఎందుకు క్రియేట్ చేశారు? అలాగే లిబరేటర్స్‌ను ఎందుకు బందీలుగా మార్చారు? భూమిని థామస్ బంధించింది ఎందుకు? పేద వాళ్లను బందీగా చేసిన థామస్ టార్గెట్ ఏమిటి? భూమి, కిషోర్ ఎలాంటి వివక్షను అనుభవించారు? అసలు రతి ఎవరు? 2064 సంవత్సరంలో జరిగే సంఘటనలకు కల్కికి ఉన్న సంబంధం ఏమిటి? కల్కి వచ్చి రెసిడెంట్స్‌ను శిక్షించాడా? లిబరేటర్స్‌కు ఎలాంటి స్వేచ్ఛను భూమి కల్పించింది? అనే ప్రశ్నలకు సమాధానమే కలియుగమ్ 2064 సినిమా కథ. ప్రపంచ యుద్ధం తర్వాత ఆహారం కరువై, నీటి ఎద్దటి ఏర్పడితే ఏం జరుగుతుందనే ఆసక్తికరమైన పాయింట్‌తో ఓ యాక్షన్, థ్రిల్లర్‌ను ప్రమోద్ సుందర్ ఆసక్తికరంగా తెరకెక్కించారు. ఇప్పటి వరకు ఏ సినిమాలోను టచ్ చేయని పాయింట్‌ను తీసుకొని ప్రేక్షకుడికి కొత్త అనుభూతిని పంచే ప్రయత్నం అందించాలనే తపన దర్శకుడిలో కనిపించింది. కానీ, కథ, కథనం, పాత్రల డిజైన్‌ను ఇంకా అర్థవంతంగా చేసి ఉంటే.. డెఫినెట్‌గా ఫీల్ గుడ్ థ్రిల్లర్ అయి ఉండేదనిపిస్తుంది. బాగా బతుకాలనుకొనే వారు సాధారణ ప్రజలను బానిసలుగా చేసుకోవాలనుకొంటారనే పాయింట్‌ను తెర మీద ఆసక్తికరంగా చూపించాడు. భీకర యుద్ధాల తర్వాత సాధారణ ప్రజలకు సంబంధించిన ఆహార భద్రతపై ఆలోచింప చేసే విధంగా సినిమాను రూపొందించారు.

విభిన్నమైన పాత్రలతో ఆకట్టుకొనే శ్రద్ధా శ్రీనాథ్ మరోసారి బరువైన, భావోద్వేగంతో కూడిన పాత్రతో ఆకట్టుకొన్నారు. సినిమాలోని ప్రధాన సన్నివేశాలను ఆమె తన పెర్ఫార్మెన్స్ ద్వారా ఎలివేట్ చేసిన విధానం బాగుంది. కిషోర్, ఇనియన్ సుబ్రమణి ఇప్పటి వరకు తెర మీద కనిపించని పాత్రల్లో నటించడమే కాకుండా మెప్పించారు. ఈ పాత్రల డెప్త్ ఇంకా ఉండి ఉంటే.. కల్కి జోనర్‌లో బెటర్‌గా ఉండేదనిపిస్తుంది. ఇతర పాత్రల్లో నటించిన వారంతా పర్వాలేదనిపించారు. టెక్నికల్ విషయాలకు వస్తే.. ఈ సినిమాకు సినిమాటోగ్రఫి, మ్యూజిక్, ఆర్ట్ విభాగాల పనితీరు హైలెట్. డిఫరెంట్ టోన్‌తో సన్నివేశాలను కే రామ్ చరణ్ అద్భుతంగా తెరకెక్కించారు. ఈ సినిమా కోసం వాడిన లైటింగ్, కలర్ ప్యాటర్న్ సీన్లను మరింత రిచ్‌గా కనిపించేలా చేసింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ పలు సన్నివేశాలను ఎలివేట్ చేయడమే కాకుండా ఓ మూడ్‌ను క్రియేట్ చేసింది. ఆర్ట్ డిపార్ట్‌మెంట్ ఈ సినిమాకు ప్లస్ పాయింట్. అలాగే నిర్మాతలు కేఎస్ రామకృష్ణ, కే రామ్ చరణ్ అనుసరించిన నిర్మాణ విలువలు సినిమాపై వారికి ఉండే అభిరుచి, తపన కనిపించింది. ప్రొడక్షన్ వాల్యూస్ హై రేంజ్‌లో ఉన్నాయి. యుద్ధాల వల్ల ఆహార, నీటి కొరత ఏర్పడితే.. మానవుడు ఎలాంటి భరి తెగింపుకు దిగుతాడు. వారి ఆహారం ఏమౌ ఉంటుందనే విషయాన్ని భవిష్యత్‌లోకి వెళ్లి తన విజన్‌ను దర్శకుడు ప్రమోద్ ఆవిష్కరించిన తీరు ఆలోచింప చేస్తుంది. అలాగే కల్కి సినిమా రేంజ్‌లో ఆ సినిమా కంటే ముందే ఇలాంటి పాయింట్‌ను ఆయన ఆలోచించడం ఆయన టాలెంట్‌కు నిదర్శనంగా నిలిచింది. అయితే కథ, కథనాలపై మరింత కసరత్తు చేయకపోవడం ఈ సినిమాకు మైనస్ పాయింట్‌గా కనిపిస్తుంది. కల్కి తరహా జోనర్ సినిమాలను ఇష్టపడే వారికి డెఫినెట్‌గా ఈ సినిమా నచ్చుతుంది. శ్రద్ధా శ్రీనాథ్, ఇనియన్, కిషోర్ పెర్ఫార్మెన్స్ కొత్త అనుభూతిని క్రియేట్ చేస్తుంది. కొత్తదనం కోసం తపించే ప్రేక్షకులకు సినిమాలోని సన్నివేశాలు, కథ డెఫినెట్‌గా ఓ థ్రిల్‌ను అందిస్తాయి. ఈ సినిమాను థియేటర్‌లోనే చూడండి..

లు అనుకోదు.







PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com